



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మంగళవారం, 27 మే 2025

అనంతపురం
శ్రీ సత్యసాయి

పేజీలు 10


## అనంత టిడిపిలో
# అసమ్మతి!?

- ఎవరికి ప్లస్.. ఎవరికి మైనస్...
- ఆ వర్గాన్ని ఒక్కటి చేసేందుకు ఓ యువనేత ప్రయత్నం
- ఆశలపై నీళ్లు చల్లిన ఎంపీ రాకపోక..
- ఊసురుమంటూ వెనుతిరిగిన ఆ వర్గం శ్రేణులు
- ఏడాదిగా పార్టీకి దూరం.. వారందరిపై ప్రసాద్ ఆలోచన ఏంటో?




**అనంతపురం, మేజర్ న్యూస్:** వారంతా అప్పట్లోను ఇప్పట్లోను తెలుగుదేశం పార్టీకి నిజ కార్యకర్తలే. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా ముందు నడిచిన వారే. అయితే ఓ వర్గం నాయకుడి అనుచరులంటూ ముద్ర వేసుకున్న వీరంతా పార్టీ అధికారంలోకి వచ్చిన కార్యక్రమాలకు ఏడాదిగా దూరంగా ఉన్నారు. అయితే వీరందరినీ ఆ ముఖ్య నేత చెంతకు కలపాలనీ తెలుగు యువత నాయకుడి లింగారెడ్డి చదరంగం లాంటి రాజకీయంలో ఓ పాచిక వేశాడు. విద్యుత్ నగర్ సర్కిల్ లోని తన నివాసంలో ఆ అనంత టిడిపి అసమ్మతి వర్గాన్ని అంతా ఒకచోట చేర్చాడు. ఆ కలయికకు ఆ ఇంటిలోని వారి జన్మదిన వేడుకను జోడించాడు . ఈ కార్యక్రమానికి అనంతపురం ఎంపీకీ ఆహ్వానం పలికారు. సందులో సడే మీయ అన్నట్లుగా ఆయన

మిగతా 2లో

## అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి
# అర్జీలను పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్

తాడిపత్రిమేజర్ న్యూస్: అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం తాడిపత్రి లోని మున్సిపల్ కార్యాలయపు సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి ఆర్జీలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు రామ్మోహన్, మల్లికార్జున వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 364 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు నుండి స్వీకరించిన అర్జీలను అధికారులు పరిష్కరించడంతోపాటు క్షేత్రస్థాయిలో వెళ్లినేరుగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రజా పరిష్కార వేదికలో 70 నుండి 80 శాతం భూ సంబంధిత సమస్యలు, సర్వే, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖలకు సంబంధించి పిటిషన్లు అందుతున్నాయన్నారు. తాను క్షేత్ర స్థాయిలో




వెళ్ళినప్పుడు ప్రజలు అందించే అర్జీలను, జిల్లా కేంద్రంలో తన ఛాంబర్ నందు ప్రజల నుండి స్వీకరించే అర్జీలను కూడా పిజిఆర్ఎస్ తహసిల్దార్ కు పంపిస్తున్నామన్నారు. ఆర్జీలు అన్నింటికీ ఎండార్స్మెంట్లను అర్జీదారులకు పంపడం జరుగుతోందన్నారు. ప్రజల నుండి పలుమార్లు అందే అర్జీలను పరిశీలించడానికి ఒక విధానాన్ని ప్రవేశ పెట్టామన్నారు.ఆ విధానంలో ముందుగా అర్జీదారుని ఆధార్ నెంబర్తో గతంలో వారు ఏదైనా అర్జీలను ఇవ్వడం జరిగిందా పరిశీలించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఇచ్చి ఉంటే ఏ ఏ సందర్భాల్లో ఇచ్చారో ఆ వివరాలన్నింటిని గులాబీ రంగు పేపర్ నందు

మిగతా 2లో



# లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పని చేయాలి..

- నాలుగు పర్యాటక ప్రదేశాల్లో యోగా ప్రదర్శన
- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలకు పరిష్కారం చూపాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలచే 224 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి అర్థవంత మైన సమాధానమిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.యోగాంధ్ర కార్యక్రమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి ఒక్కరికీ యోగా గొప్పతనాన్ని వివరించి వారితో ఆసనాలను వేయించే ప్రక్రియకు శ్రీకారం చుట్టాలన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే జిల్లాలో ఎంపిక చేసిన మాస్టర్ ట్రైనీలు, టీఓటీలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిం చడం జరిగిందని, జిల్లాలో



నాలుగు పర్యాటక ప్రాంతాల్లో భారీస్థాయిలో యోగా ప్రదర్శించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. దీని ప్రకారం ఈనెల 28 పుట్టపర్తి,జూన్ నాలుగో తేదీన కదిరి, జూన్ 6వ తేదీన ధర్మవరం, జూన్ 15వ తేదీన పెనుగొండ, జూన్ 13వ తేదీన టీచర్స్ మరియు స్టూడెంట్స్ ఆధ్వర్యంలో హిందూపురం నందు గొప్ప యోగా దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. జూన్ 21వ తేదీన జిల్లాస్థాయిలో లేపాక్షి నందు యోగ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ప్లానింగ్ అక్రమాలపై కృష్ణమూర్తి ఆగ్రహం

- పేదలపై ప్రతాపం ఏంటనీ కమిషనర్ కు విన్నపం

**అనంతపురం, మేజర్ న్యూస్:** అనంతనగరంలోని తమ మూడో డివిజన్ పరిధిలో అనధికారిక కట్టడాలు హద్దు అదుపు లేకుండా జరుగుతున్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి చిన్నచితక పేదవారి బంకులను తొలగిస్తూ ప్లానింగ్ అధికారులు సరికొత్త అవినీతికీ తెర లేపారని వైసిపి సీనియర్ నాయకులు, మూడో డివిజన్ ఇంచార్జ్ కృష్ణమూర్తి సోమవారం నగరపాలకలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో



కమిషనర్ కు లికిత పూర్వకంగా విన్నవించారు. ఈ ఫిర్యాదు వెంట వారి డివిజన్లో పూర్తి అనధికారికంగా నిర్మితమవుతున్న భవనాలను జత చేసి తక్షణం చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన ఆ బంకు నిర్వాహకులకు న్యాయం చేయాలని కమిషనర్ కోరారు. అన్నది కారిక భవంతులపై చర్యలు లేని పక్షంలో డివిజన్ వాసులు అందరిని ఏకం చేసి కార్యాలయం ఎదుట ఆందోళనకు సైతం దిగుతామని కమిషనర్ కు కృషి చేశారు. ఆయన వెంట పలువురు బాధితులతో పాటు ఆ డివిజన్ కు చెందిన పలువురు ముఖ్యులు హాజరయ్యారు.

# ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి.. ఎస్పీ రత్న

08



## ఎన్‌జిఓ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం



కూడేరు.మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని పి. నారాయణ పురం గ్రామ సచివాలయంలో హందా సంస్థ ప్రతినిధి నారాయణ స్వామి ఆధ్వర్యంలో అగ్రోఫారెస్ట్రీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. మామిడి, చిని , నేరేడు, నిమ్మ వంటి పండ్ల మొక్కలు సంస్థ ద్వారా ఉచితంగా పంపిణీ చేయబడ్డాయి. బోరు డ్రిప్ సౌకర్యం ఉన్న రైతులకు ప్రాధాన్యత ఇవ్వబడింది.అలాగే మహాగని, ఎర్రచందనం, టెకాయ్ వంటి విలువైన వృక్షాల మొక్కలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు రైతులు ఈ అవకాశాన్నిఉపయోగించుకుని, ఆయా మొక్కలు పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కే.హనుమంత రెడ్డి , హ్యాండ్స్ సంస్థ కోఆర్డినేటర్ నాగలక్ష్మి, ఫీల్డ్ కోఆర్డినేటర్ ప్రతినిధి హరి తదితరులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## భర్తపై భార్య దాడి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : నగరంలోని భవానీ నగర్ లో భర్త పై భార్య రాడ్డుతో దాడి చేసి గాయపరిచిన సంఘటన సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి వారి కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. భవాని నగర్ కు చెందిన తిరుపతి నాయుడు అనే వ్యక్తి ప అతని భార్య హారిక రాడ్డుతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. అతనికి ఈమె రెండో భార్య కావడంతో మొదటి వివాహానికి సంబంధించి జరుగుతున్న వాదోప వాదనలలో ఒక్కసారిగా ఆమె తీవ్ర కోపానికి గురై అతనిపై దాడి చేసి గాయపరిచింది. ఈ సంఘటనలో అడ్డు వచ్చిన వారిపై కూడా ఆమె దాడి చేయడంతో వారు గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వారి కుటుంబ సభ్యులు స్నేహితులు తరలించారు. తీవ్రంగా గాయపడిన అతని పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రైతు సేవాకేంద్రాలకు చేరుకున్న సబ్సిడీ వేరుశెనగ

### - వ్యవసాయ అధికారి విజయకుమార్, మండల నాయకులు



కూడేరు మేజర్ న్యూస్:- కూడేరు మండలంలోని గ్రామ రైతు సేవ కేంద్రాలకు ఖరీఫ్ 2025 సబ్సిడీ వేరుశెనగ సుమారు 800 క్వింటాల్లు పంపిణీ కోసం 8 రైతు సేవా కేంద్రాలకు చేరినట్లు మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇందులో 2 రైతు సేవా కేంద్రాలు కమ్మూరు గోత్కూరుకు వచ్చిన వేరుశెనగ పెల్లింగ్ శాతం కనీస శాతం 74% కంటే తక్కువ వున్న కారణంగా వెనుకకు పంపడం జరిగింది అని తెలిపారు. మంగళవారం సాయంత్రం లోపు మండలం లోని మిగిలిన రైతు సేవా కేంద్రాలకు వేరుశెనగ కాయలు చేరిన తరువాత పంపిణీ కార్యక్రమం ఈ వారం లోనే ప్రారంభం అవుతుంది అన్నారు.సబ్సిడీ వేరుశెనగ ధర క్వింటాలుకు 9300/- రూపాయలు కాగా 40% సబ్సిడీ పోను 5580/- రూపాయలు కట్టాల్సి వుంటుంది. 0.5 ఎకరావున్న రైతుకు 1 బస్తా (ధర 1860/- రూ,,)1.0 లోపు వున్న రైతుకు 2 బ స్తాలు( రూ,, 3620/-),2 ఎకరాలు పై వున్న రైతుకు గరిష్టంగా 3 బస్తాలు (రూ 5580/-) గా ధరను నిర్ణయించడం జరిగింది అని తెలిపారు .ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఏఈవో శైలజ, రైతు సేవకేంద్ర సిబ్బంది , మండల టిడిపి నాయకులు, మరియు రైతులు పాల్గొన్నారు.

## అర్జీలు వెల్లువ



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాల యంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అర్జీలు వెల్లువెత్తినట్లు తహసీల్దార్ శ్రీధర మూర్తి పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతుల నుంచి ఎక్కువగా వినతులు అందుతున్నాయన్నారు. పంట రుణాలు రెన్యూవల్ మంజూరుకు రీ సర్వే గ్రామాల్లో అడంగల్, 1బీ సమస్యలు పై వినతులు ఎక్కువగా వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తేజోత్స్న, ఆయుర్వేద వైద్యాధికారిణి కృష్ణవేణి, ఇరిగేషన్ ఏఈ కిషోర్, హౌసింగ్ ఏఈ మారుతి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి అర్జీలను పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

నమోదై ప్రింట్ కావడం జరుగుతుందన్నారు. ఆ వివరాలను ఆధారంగా ఆ పిటీషన్ గతంలో ఎందుకు పరిష్కరించలేక పోయారో అధికారులు కూలంకుశంగా పరిశీలిం చాల్సి ఉంటుందన్నారు. జిల్లా అధికారులు వారంలో ఒకసారి క్షేత్రస్థాయిలోకి వెళ్లి అర్జీలను పరిష్కరించాలన్నారు. వాటిని నాణ్యతతో కూడిన పరిష్కారం చేయాలని, అలాగే జిల్లా లోని ఇతర శాఖల అధికారులు సైతం క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్యలు పరిష్కరించాలన్నారు.తాను, జాయింట్ కలెక్టర్ కూడా పిజిఆర్ఎస్ అర్జీలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిష్కరిం చడం జరుగుతోందన్నారు. అర్జీదారునికి ఎండార్స్మెంట్ రసీదును అందివ్వాలని, దానితోపాటుగా ఆ ఎండార్స్మెంట్ ను పి జి ఆర్ ఎస్ వెబ్సైట్ నందు అప్లోడ్ చేయాలన్నారు. దాన్ని ప్రింట్ తీసి పోస్ట్ ద్వారా అర్జీదారునికి పంపాలని, అర్జీ దారుని ఫోన్ నెంబర్ ఆధారంగా వారి వాట్సాప్ కు పంపడంతో పాటు సంబంధిత గ్రామస్థాయి అధికారికి నేరుగా అందించాలన్నారు.అర్జీని స్వీకరించే సమయంలోనే వారు తరుచుగా ఉపయోగించే ఫోన్ నెంబరు మాత్రమే అడిగి నమోదుచేయాలన్నారు. ఈ ప్రక్రియను పిజిఆర్ఎస్ నిర్వహించే అధికారులందరూ తప్పనిసరిగా పాటించాలని, వచ్చేవారం నుండి అర్జీదారులకు ఎండార్స్మెంట్ చేరిందని అర్జీదారులు చెప్పేలా మీ చర్య లుండాలన్నారు. ఈ సందర్భంగా తాడిపత్రి జర్నలిస్టులు తాడిపత్రి పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేయాలని, జర్నలిస్టులకు ఇంటి పట్టాలను పంపిణీ చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అమలు పరచాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం జిల్లా



కలెక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ను ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సన్మానించారు.ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు,జెడ్పి డిప్యూటీ సీఈఓ రామసుబ్బయ్య, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలీం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిఈఓ ప్రసాద్ బాబు,డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ కిరణ్ కుమార్, డిటిసి వీర్రాజు, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి,డి టి డబ్ల్యు ఓ రామాంజనేయులు, ఐ సి డి ఎస్ పి డి. నాగమణి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తాడిపత్రి మునిసిపల్ కమీషనర్ శివరామకృష్ణ, తాడిపత్రి,పెద్ద పప్పూరు, యాడికి, పెద్ద వడుగూరు తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# అనంత టిడిపిలో అసమ్మతి!?

మొదటి పేజీ తరువాయి

సమక్షంలోనే మళ్లీ అర్బన్ నియోజకవర్గంలో టిడిపి కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనేలా ప్రణాళికలు రచించారు . అయితే వారందరి ఆశలపై నీళ్లు చల్లేలా ఎంపీ రాకపోక తయారైందని తెలుస్తోంది.

### ఎవరికి ప్లస్ ఎవరికి మైనస్?

ఆ పదవ ఆ నావికుడు ఏరు దాటి గట్టుకు వెళ్ళాడు. ఎక్కినోళ్లంతా ఆయన వెంటే ముందుకు సాగుతూ ఉన్నారు. ఆయనకు అందిన ధనమో ప్రాణమో వారు సైతం అందుకుంటూ భవిష్యత్తు ఆశలకు పునాదులు వేసుకుంటూ వస్తున్నారు. అయితే వారి భవిష్యత్తుకు ఏం ఢోకా లేదు అనుకుంటున్నా సమయంలో ఒక్కసారిగా ఏడాదిగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న ఆ అసమ్మతి శ్రేణులు మళ్లీ ఒకటి కావాలని భావించడంపై ఒక్కొకరు ఒక్కొక్క రీతిలో ఈ కలయిక ఎవరికి ప్లస్ ఎవరికి మైనస్ అన్నట్లుగా ఆలోచనలో పడినట్లు కనిపిస్తోంది.

ఒకవేళ వారంతా ఇక్కడికి వస్తే భవిష్యత్తులో తాము ఆశించిన ఆ పదవులకు ( కార్పొరేటర్ స్థానాలకు) ఇబ్బంది కూడా వచ్చే అవకాశం ఉందని ఇప్పటికే ప్రజా ప్రతినిధితో కలిసి వచ్చిన ఆ శ్రేణులు సంకేతాలు పంపినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే వస్తానని ఊరించిన ఆ ఎంపీ రాకపోక ఆ శ్రేణుల్లో ఒకింత అలజడిని సృష్టించినట్లు కనపడుతుంది. మరి అనంత టిడిపి పార్టీలో వీరి భవిష్యత్తు ప్రణాళిక ఏ విధంగా ఉంటుంది అన్నది ఆ ముఖ్య నేతల ఆలోచనపైనే ఆధారపడి ఉందని పలువురు అదే పార్టీ శ్రేణులు గుసగుసలాడడం మేజర్ న్యూస్ కంటపడింది.

## టిప్పర్, ఆటోని ఢీకొని ఒకరికి గాయాలు..



పెద్దవడుగూరు మేజర్ న్యూస్: టిప్పర్ ఆటో ని ఢీకొన్న ఘటన పెద్దవడుగూరు మండలంలోని రావులుడికి గ్రామానికి చెందిన మల్లికార్జున తీవ్రంగా గాయపడ్డాడు. క్రిష్టిపాడు గ్రామ సమీపంలో సోమవారం ఉదయం ఈ ఘటన జరిగింది. స్థానికులు క్షతగాత్రుడిని క్రిష్టిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కంప్యూటర్స్ ఉద్యోగులు నిరసన

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సీనియర్, జూనియర్, యల్ డి కంప్యూటర్స్ సిబ్బంది సోమవారం శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ మరియు హెల్త్ మినిస్టర్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వైద్య శాఖలోని సీనియర్ జూనియర్ యల్ డి కంప్యూటర్స్ ఆపరేటర్లు విధులను బహి బహిష్కరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రెసిడెంట్ ప్రసాద్ ,సెక్రటరీ సుందర్ రాజు, ట్రెజరర్ జావిద్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రతి జిల్లా కేంద్రంలోనూ వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఫిరోజా బేగం కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు .ముఖ్యంగా, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ (ఈ హెచ్ ఆర్) ను అదనంగా పని భారం పెడుతున్నారని, దీనివలన ఎంతో మంది ఉద్యోగులు ఇబ్బందులకు గురి అవుతారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ హెచ్ ఆర్ ను ఉపసంహరించు కోవాలని, ఉద్యోగుల పరిధిలో



ఉన్న పనులు మాత్రమే మాకు కేటాయించాలని, తెలిపారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా లో ఉన్న సీనియర్ జూనియర్/ లేడ్ కంపుటర్స్ కు వృతిలో ఉన్న సిబ్బంది అదనముగా ఈ హెచ్ ఆర్ యొక్క రిజిస్ట్రేషన్ విధులను నిర్వహించమని తెగేసి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇచ్చిన వాగ్దానం నెరవేర్చాలని జూన్ 2న ఉద్యమం చేపడతాం..

## రైతులకు భరోసా ఏది - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్




కనేకల్లు, మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం పూర్తి అవుతున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం చెందిందని జూన్ 2న పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ అన్నారు. శత వార్షికోత్సవం సందర్భంగా కనేకల్ లో నాల్గవ మహాసభ సందర్భంగా సోమవారం జిల్లా కార్యదర్శి జాఫర్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి సంజీవప్ప రాయదుర్గం తాలూకా కార్యాస నాగార్జున ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సిబిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనకు విసుగెత్తిన ప్రజలు ఎన్డీఏ కూటమి వాగ్దానాలు చేసి నూట అరవై నాలుగు సీట్లతో ఎన్డీఏ కూటమికి అధికారంలోకి వచ్చింది. కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం గడుస్తున్నా ఇచ్చిన వాగ్దానాలలో ఒక పెన్షన్ మాత్రమే అమలు చేశాడని మిగిలిన హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

# హాస్పిటల్‌కి డాక్టర్లు ఉన్నప్పుడే రోగులు రావాలి

## - రోగులపైన వివక్షత చూపుతున్న స్టాఫ్ నర్స్



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పెద్దవడూరు మండల కేంద్రంలో గవర్నమెంట్ హాస్పిటల్ నందు కైరున్నీసా స్టాఫ్ నర్స్ పై చర్యలు తీసుకోవాలి మండలంలో 32 గ్రామాల నుంచి ప్రజలు వస్తూ ఉంటారు రకరకాల రోగాలతో ప్రజలు వస్తుంటారు గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చే వారందరూ పేద ప్రజలే వీరికి గవర్నమెంట్ వైద్యం అందకపోతే వీళ్ళు ఎక్కడికి పోవాలి మండల కేంద్రానికి దగ్గరలోని గ్రామాలు మేడమాకులపల్లి తెలికి చింతలచెరువు గ్రామాల ప్రజలు పెద్దవడుగూరు గవర్నమెంట్ హాస్పిటల్ కి వస్తే మీరు ఇక్కడికి కాదు క్రిష్టిపాడు పీహెచ్ కి వెళ్ళాలి ఇలా దుర్భసలాడి మీరు ఇక్కడికి రాకూడదు అక్కడికే వెళ్ళండి అనేది ఈమె పైన చర్యలు తీసుకోవాలి వచ్చిన ప్రజలను కూడా సరిగా చూసుకోవడం లేదు ఏమిపైన యాక్షన్ తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దస్తగిరి రైతు సంఘం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి మస్తాన్ మల్లికార్జున బాబయ్య ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనుల పూర్తిపై ప్రత్యేక దృష్టి

## - వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉపాధి హామీ కింద చేపడుతున్న పనుల పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెండింగ్ ని వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉపాధి హామీ పథకంపై డ్వామా పిడి, ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీఎం, ఆయా శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన పనుల్లో ఎప్పటికప్పుడు పురోగతి చూపించాలన్నారు. క్షేత్రస్థాయిలో లక్ష్యం మేరకు పనులను పూర్తి చేయడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. పెండింగ్ ఉన్న సిసి రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణాలకు సంబంధించి పురోగతి తక్కువగా ఉందని, పెండింగ్ వేగంగా పూర్తి చేయాలన్నారు. సిసి డ్రైన్స్ కు సంబంధించి పెండింగ్ ఉన్న గ్రౌండింగ్ పూర్తి చేసి పనులు పూర్తి చేయాలన్నారు. పశువుల తొట్టెలు, పల్లె వనాలు, చెత్త కలెక్షన్ టబ్స్, లేబర్ బడ్జెట్, డైలీ లేబర్ టర్నవుట్, 90 డేస్ హౌసింగ్, ఫారంపాండ్స్, పల్లె పుష్కరిణి, మినీ అమృత్ సరోవర్, రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, జల్ సంచాయ్ జన్ భాగీదరి, తదితర అంశాలకు సంబంధించి పెండింగ్ ను వెంటనే కేటాయించిన పూర్తిచేసి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. వేజ్ సీకర్స్ యావరేజ్ తక్కువగా ఉందని, 300 రూపాయలు వచ్చేలా పని చేయించాలన్నారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్ కి సంబంధించి కార్డుదారులను అప్లోడ్ చేయించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సలీమ్ భాష, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, పంచాయతీరాజ్ ఎస్ఈ జహీర్ అస్లాం, ఏపిడిలు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం కౌలు రైతుల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలి


## - ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లాలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ. రంగారెడ్డి, కార్యదర్శి యం. బాల రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద కౌలు రైతు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సంఘం ప్రతినిధులు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ కింద రూ.20వేల పెట్టుబడి సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 90 శాతం రాయితీతో విత్తనాలు, పురుగు మందులు కౌలు రైతుకు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే రాయితీ వేరుశనగ విత్తనాన్ని ఒక్కో రైతుకు గరిష్టంగా 6 బస్తాలు ( 180 కిలోలు ) చొప్పున ఇవ్వాలని కోరారు. భూమిలేని నిరుపేదలకు, గతం నుండి సాగులో ఉన్న వారికే దేవాలయ భూములను కౌలుకి ఇవ్వాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శ్రీరామ్ రెడ్డి సత్యసాయి నీటి సరఫరా కార్మికుల సమస్యలు పరిష్కరించి, గ్రామాల్లో నెలకొన్న తాగునీటి ఇబ్బందులను పరిష్కరించాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు గ్రామ పంచనామ ఆధారంగా రూ.10లక్షల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వాలని కోరారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను 10వేల క్యూసెక్కులకు పెంచాలని, అర్ధాంతరంగా ఆగిపోయిన డిస్ట్రిబ్యూటరీ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి చివరి ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను ఆపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులు సురేష్, కార్యదర్శి పెద్ద ముష్టూర్ వెంకటేశులు, కమిటీ సభ్యులు రామ్మూర్తి, నారాయణస్వామి, ఆంజనేయులు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కాకాని అరెస్ట్ దారుణం..

## - వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కక్షసాధింపు రాజకీయా లు ఎక్కువయ్యాయని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్‌పై ఆయన స్పందించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర లేపుతున్నారని, అందులో భాగంగానే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని అరెస్టు చేశారన్నారు. అధికారం ఉందని అక్రమ కేసులు పెడుతూ పాలనను గాలికొది లేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాం గాన్ని పట్టించుకోకుండా, యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, రిటైర్డ్ అధికారులందరినీ అరెస్ట్ చేస్తున్నారు. అక్రమ కేసులకు ఎవరూ భయపడేది లేదని, రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. అక్రమ అరెస్టులు, కేసులపై న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# ఆధార్ తో ఖాతాలను అనుసంధానం చేసుకోవాలి

## - పోస్టల్ సూపరింటెండెంట్ యు.విజయ కుమార్



హిందూపురం మేజర్ న్యూస్:- ప్రభుత్వ సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం ఖాతాదారులు ఆధార్ తో బ్యాంకు ఖాతాలను అనుసంధానం చేసుకోవాలని, ఈ మేరకు ప్రభుత్వం ఏపీ తపాల శాఖకు లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసినట్లు హిందూపురం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ యు.విజయ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రతిష్టాత్మకంగా అమలు చేసి తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ పథకాలకు నగదును నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు జమ చేయడానికి వారి ఖాతాను ఎన్పీసీఐ విధానం కింద ఆధార్ తో అనుసంధానం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. నూతన పోస్టల్ బ్యాంకింగ్ ఖాతాలు తెరవనున్నట్లు పోస్టల్ సూపరింటెండెంట్ యు. విజయ కుమార్ తెలిపారు. ఇలా ఆధార్ సేవింగ్ చేసి పోస్టల్ సేవింగ్ ఖాతాల పథకాల నగదు ఏ పోస్ట్ ఆఫీస్ లో నైనా తీసుకువచ్చున్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పేకాట స్థావరంపై రూరల్ పోలీసులు దాడులు

తాడిపత్రి మేజర్ న్యూస్: పేకాట స్థావరంపై తాడిపత్రి రూరల్ పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. పోలీసుల వివరాల మేరకు రూరల్ పరిధిలోని జీవీపీ కాలనీలో కూలిన పాత పద్మ థియేటర్లో పేకాట ఆడుతుండగా దాడులు నిర్వ హించినట్లు తెలిపారు. దాడుల్లో భాగంగా ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 5,910 నగదు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ తెలిపారు.

# ఘనంగా జక్కంపూడి వెంకటేశ్వర చౌదరి పుట్టినరోజు వేడుకలు



బత్తలపల్లి మేజర్ న్యూస్ : ఎస్టీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో జక్కంపూడి వెంకటేశ్వర చౌదరి పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తలపల్లి ఎస్టీ కాలనీ యువత వినూత్న రీతిలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.డి జే పాటలు ఏర్పాటు చేసి, నాలుగు రోడ్ల కూడలి నుండి వెంకటేశ్వర చౌదరి నివాసానికి చేరుకున్నారు. అక్కడ నుండి ఆయనను భారీ బాణాసంచా పేలుస్తూ ఎస్టీ కాలనీకి తీసుకొచ్చి, కాలనీలో ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేయించారు. ఈ వేడుకల్లో యువత పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సందడి చేశారు. కార్యక్రమానికి జక్కంపూడి వెంకటేశ్వర చౌదరి అభిమానులు, కాలనీ వాసులు హాజరయ్యారు.

# భగవద్గీతను తప్పక పఠించాలి



పామిడి, మేజర్ న్యూస్: చిన్నవయస్సు నుంచే భగవద్గీతను పఠించడం ఎంతో అవసర మని తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు ఎంహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రంలో ఇటీవల నిర్వహించిన భగవ ద్గీత కంఠస్థ పోటీల్లో ప్రతిభ కనపరచిన చిన్నారులకు సోమవారం ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు చిన్నప్పటి నుంచి భగవద్గీతను చదవడం కంఠస్థం చేయడం ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. జీవన విధానంపై అవగాహన కల్గుతుందన్నారు. అలాగే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, రాజ్కుమార్ శర్మ, పత్రా శ్రీనివాసులు, శ్రీరాములు, పురోహితులు అమర్ పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ సర్వే పొరపాట్లు లేకుండా చేపట్టాలి

### - జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి బి.రాధిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ 2023-24 విద్యా సంవత్సరానికి పెండింగ్ బకాయిల వివరాల సేకరణ కోసం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా సచివాలయాలు ఉద్యోగులు చేస్తున్న సర్వే పొరపాట్లకు తావు లేకుండా సక్రమంగా చేపట్టాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి బి రాధిక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 -24 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వివరాలను సచివాలయాల వార్డు వెల్ఫేర్ అసిస్టెంట్ లాగిన్ లో పొందుపరచబడ్డాయని తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి ఫీజు రియంబర్స్మెంట్ మొదటి విడత సొమ్ము విద్యార్థుల తల్లుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందని, మొదటి విడత ఫీజు రసీదులను లాగిన్ లో పొందపరచవద్దని తెలియజేశారు. పెండింగ్లో ఉన్న మూడు విడతల పెండింగ్ రియంబర్స్మెంట్ ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సి ఉందని, విద్యార్థులు ఆయా కళాశాలలకు చెల్లించిన ఫీజు రసీదులను వెల్ఫేర్ అసిస్టెంట్ లాగిన్ లో అప్లోడ్ చేయాలని, ఫీజు చెల్లించిన రసీదులు లేకపోతే... విద్యార్థులు చదివిన కళాశాలల నుంచి నో డ్యూ సర్టిఫికెట్లను అప్లోడ్ చేయాలని డిడి తెలియజేశారు. సాంఘిక సంక్షేమ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫీజు రియంబర్స్మెంట్ సర్వే పక్కాగా చేపట్టి.. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా పూర్తి చేయాలని డిడి ఆదేశించారు.

## యోగాపై అవగాహన కల్పించాలి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : మండలంలోని గ్రామ సచివాలయ పరిధిలో వారి వారి సచివాలయాల్లో నేటినుండి ప్రజలకు యోగ పై అవగాహన కల్పించి వారితో ప్రతిరోజు జూన్ 21 తేదీ వరకు యోగా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి ఎంపీడీవో నాగేశ్వరర్ రెడ్డి తెలిపారు. మండల వ్యాప్తంగా గ్రామస్థాయిలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించనున్నామని ఇందులో భాగంగా మండలంలో ఇప్పటివరకు 5800 కుటుంబాలు సర్వే చేయగా వారిలో వెయ్యి మందికి పైగా యోగా చేయడానికి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. ఈనెల 28న పుట్టపర్తిలో పెద్ద ఎత్తున యోగాపై ర్యాలీ నిర్వహించనున్నామని ఈ ర్యాలీలో మండల వ్యాప్తంగా ప్రజలు పాల్గొనాలని తెలిపారు. గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామస్థాయిలో వెళ్లి యువకులను ,పిల్లలను, మధ్య వయసుకులను, యోగాలో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని వారికి అవగాహన కల్పించాలని ,వీరికి యోగా పై శిక్షణ ఇవ్వడానికి ఒక్కొక్క గ్రామ సచివాలయానికి మాస్టర్ ట్రైనర్, యోగా గురువు, డ్రిల్ టీచర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

## ఏపీజిఈ నూతన అధ్యక్షుడు బి.గోపికృష్ణకు ఆయుష్ ఉద్యోగులు సత్కారం



అనంతపురం విద్య మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అనంతపురం జిల్లా నూతన అధ్యక్షులు బి. గోపికృష్ణ ప్రధాన కార్యదర్శి ఎస్. రాము నాయక్ కు ఆయుష్ డిపార్ట్మెంట్ కి చెందిన ఉద్యోగులు గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆయుష్ ఉద్యోగులు కె. సత్యప్రసాద రావు, కె.సుదర్శన్ రెడ్డి, కె.సుధాకర్, సునీల్ బాబు, కె సి.నాగరాజు, టి.ఈశ్వరయ్య, తిమ్మరాజు, వరప్రసాద్, శివ శంకర్,మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం - ఎంఈఓ

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఉద్యోగస్తులతో ఎంఈఓ ఆంజనేయులు నాయక్, యోగ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యంతో ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని తెలియజేశారు. యోగా వలన శరీరంలో ప్రతి ఒక్క అవయవాన్ని ఇలాంటి సమస్యలు లేకుండా చేసుకోవచ్చని అదేవిధంగా శరీర భాగాల అన్నిటికీ రక్తప్రసరణ జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుందని సూచించారు. ప్రతిరోజు ప్రతి ఒక్కరు యోగా చేయడం అలవర్చుకోవాలని తెలియజేశారు. ఇప్పుడున్న సున్నితమైన పనులతో శరీరానికి శ్రమ తగ్గి ఆరోగ్య సమస్యలు పునరావృతమైతున్నాయని అందుకోసం యోగా వలన ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి ఒక అవకాశం అని అన్నారు. కుటుంబంలో ప్రతి ఒక్కరు ఏదో అలవర్చుకోవాలని వివిధ రకాలుగా యోగా చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ఉద్యోగులు పాల్గొన్నారు.



# సచివాలయాల్లో సిబ్బంది కొరత..

### - ముందుకు సాగని దరఖాస్తుల ప్రక్రియ..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పలు సచివాలయాలలో సిబ్బంది కొరతతో దరఖాస్తులు ప్రక్రియ ఎక్కడకక్కడే నిలిచిపోతుంది. నూతన రేషన్ కార్డులకు, మార్పులు చేర్పులతోపాటు, కొత్త సభ్యుల నమోదు ప్రక్రియ లాంటివి సచివాలయాలలో చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పలు సచివాలయాలలో ప్రజలు దరఖాస్తులు చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రెండు, మూడు సచివాలయాలలో నూతన రేషన్ కార్డులు మంజూరు ఇతరత్రా వాటికోసం గత పది రోజులు నుంచి ప్రజలు దరఖాస్తులు చేస్తున్నారు. ప్రజలు చేసే దరఖాస్తులకు సంబంధించి వారి ఫోన్ నెంబర్లకు ఓటీపీలు వచ్చిన తర్వాత వాటిని నమోదు చేస్తే దరఖాస్తు ప్రక్రియ పూర్తి అవుతుంది. గత 15 రోజుల నుంచి మున్సిపాలిటీ పరిధిలోని పలు సచివాలయాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు రేషన్ కార్డులలో మార్పులు, కొత్త వాటి కోసం దరఖాస్తులు చేసినప్పటికీ ఇప్పటివరకు వాటిని సిబ్బంది నమోదు చేయడం లేదు. ఒక్కొక్క సచివాలయంలో పది మంది వరకు సిబ్బంది ఉండాల్సి ఉండగా పట్టణంలోని ప్రధానమైన రెండు, మూడు సచివాలయాల్లో సిబ్బంది లేకపోవడంతో దరఖాస్తులు ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధుల కోసం తీసుకోవడంతో ఈ వార్డులలో దరఖాస్తులు ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఈ విషయంపై పుట్టపర్తి "సూర్య" ప్రతినిధి సచివాలయాలను పరిశీలించగా ఒకే ఒక్కరు విధులు నిర్వహిస్తున్నడం వెల్లడైంది. కలెక్టర్ కార్యాలయంలో విధుల కోసం సచివాలయాలలో పనిచేస్తున్న సిబ్బందిని తీసుకెళ్లడంతో డిజిటల్ అసిస్టెంట్లు లేక నూతన దరఖాస్తుల ప్రక్రియ ముందుకు కదలడం లేదు. అడ్మిన్ తో పాటు శానిటేషన్, వెల్ఫేర్ అసిస్టెంట్లు మాత్రమే ఆయా సచివాలయాలలో పనిచేస్తున్నారు. రేషన్ కార్డులకు సంబంధించి కొత్త దరఖాస్తులను నమోదు చేసే సిబ్బంది లేకపోవడంతో దరఖాస్తులు చేస్తున్నవారు ఎప్పుడు ఓటీపీలు వస్తాయా అని ఎదురుచూస్తున్నారు.



**ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్** సమాధానం ఇస్తూ సచివాలయాల్లో సిబ్బంది కొరతను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి దరఖాస్తులు నమోదు ప్రక్రియ వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రకృతి వైద్యం ప్రోత్సాహానికి ధర్మవరంలో తొలి అడుగు

### -సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకంలో హెర్బల్ హబ్ - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.



ధర్మవరం మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి సహకారంతో ధర్మవరం పట్టణంలో నూతనంగా ఒక ప్రత్యేక హెర్బల్ పార్క్ (ఔషధ మొక్కల ఉద్యానవనం) ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వెల్లడించారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ఈ ప్రాజెక్టు స్థలాన్ని గుర్తించేందుకు ఏపీ మెడికల్ అండ్ ఆరోమాటిక్ ప్లాంట్స్ బోర్డ్ సీఈఓ చంద్రశేఖర్, ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీమతి అమరేశ్వరి, ఎమ్మార్వో నటరాజ్, డిప్యూటీ తహసిల్దార్ సురేష్ గార్లతో కలిసి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంచార్జ్ హరీష్ బాబు రాంనగర్, ఎంజీ నగర్ ప్రాంతాల్లో స్థల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ఇది మా నాయకుడు మరియు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ దూరదృష్టి ఫలితం అన్నారు. ఈ హెర్బల్ పార్క్‌లో 58 రకాల ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటేలా ప్రణాళిక రూపొందించబడిందన్నారు. ప్రజలకు ఆరోగ్యసాధన, ప్రకృతితో సమీపత ఉండే అవకాశాన్ని కల్పించడంతో పాటు, ఆయుర్వేద వైద్యానికి అవసరమయ్యే మూలికల పెంపకానికి ఇది కేంద్ర బిందువుగా కేంద్ర బిందువుగా నిలవనున్నదని పేర్కొన్నారు. ధర్మవరం ప్రజల ఆరోగ్య అభివృద్ధికి, ప్రకృతి సంపదను పరిరక్షించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది అని హరీష్ బాబు తెలిపారు. అలాగే స్థల పరిశీలన ముందుగా ఏపీ మెడికల్ అండ్ ఆరోమాటిక్ ప్లాంట్స్ బోర్డ్ సీఈఓ చంద్రశేఖర్ గారు, ధర్మవరం పట్టణంలో ఇటీవల ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభమైన బటర్ఫ్లై పార్క్ ను సందర్శించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ పార్క్ వద్ద ఆగి ఫోటో దిగుతూ, ఇది కూడా ధర్మవరం నగరంలో జరుగుతున్న ఆరోగ్యపరమైన ప్రకృతి ప్రాజెక్టులలో ఒక ముఖ్యమైన అడుగు అని అభిప్రాయపడ్డారు.

# అర్బన్ బ్యాంక్ నూతన వైస్ చైర్మన్లుగా మాగిశెట్టి చంద్రశేఖర్, వడ్డే సుబ్రహ్మణ్యం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం సుభాష్ రోడ్ శ్రీకృష్ణదేవరాయ భవన్ లో సోమవారం అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె .ఎల్ .మురళీధర్ అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సమావేశంలో గతంలో నిర్ణయించిన విధంగా ప్రతి సంవత్సరం ఇద్దరికీ వైస్ చైర్మన్లలుగా అవకాశం కల్పించాలని నిర్ణయాన్ని పాటిస్తూ ప్రస్తుతం వైస్ చైర్మన్లు గా పని చేసిన వారి రాజీనామాలను ఆమోదిస్తూ.. నూతన వైస్ చైర్మన్లుగా ఈ సమావేశంలో మాగిశెట్టి చంద్రశేఖర్, వడ్డే సుబ్రహ్మణ్యం లను ఏకగ్రీవంగా పాలక వర్గ అలాగే సభ్యులు ఎన్నుకున్నారు. గత వైస్ చైర్మన్ ల సేవలను కొనియాడుతూ.. నూతన వైస్ చైర్మన్ల కు దుశ్శాలువ పూలమాలలతో సత్కరించి బ్యాంక్ యొక్క ప్రగతి అనంత ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా నీతి నిజాయితీ నిబద్ధతతో కృషి చేయాలని డాక్టర్ జెల్ మురళీధర్ సూచించారు. పాలకవర్గ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే ఖాళీగా ఉన్న ఒక డైరెక్టర్ స్థానాన్ని నూతన డైరెక్టర్ గా ఎల్. అనిల్ నాయుడు ను ఏకగ్రీవంగా సభ్యులంతా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన వైస్ చైర్మన్లు మాట్లాడుతూ.. బ్యాంక్ అభివృద్ధి బాటలో నడవడానికి చైర్మన్ సహకారం మిగతా సభ్యులు కలుపుకొని బ్యాంక్ ఆర్థిక పురోగతికి తోడ్పడతామని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో ఎం. విజయభాస్కర్, డైరెక్టర్లు వెంకటాద్రి, కృష్ణకుమార్, బి .రమణయ్య జె.రామాంజనేయులు, చింతా భాస్కర్, గోల్డ్ బాషా , రొల్ల భాస్కర్, సుంకర రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

**– కలెక్టర్, ఎమ్మెల్యే కు వినతి పత్రం అందించిన తాడిపత్రి జర్నలిస్టులు**

తాడిపత్రి మేజర్ న్యూస్ :జర్నలిస్టుల సమస్యల ను పరిష్కరించండి అంటూ సోమవారం మున్సిపల్ కార్యాలయం నందు జరిగిన ప్రజా వేదికలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డికి తాడిపత్రి జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తూ జర్నలిస్టులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారన్నారు. అయితే ఎన్ని ప్రభుత్వాలు మారిన జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్నాయని అన్నారు. తాడిపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా ప్రధానంగా ఉన్న జర్నలిస్టుల కు పాత్రికేయుల కార్యాలయం, నివాస స్థలము, పిల్లలకు ఉచిత విద్య వంటి సమస్యలతో ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కావున జర్నలిస్టుల సంక్షేమంపై జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని జర్నలిస్టులు కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ తప్పకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, కన్నా, నాగరాజు,ఎర్రిస్వామి, మధు కుమార్, పుల్లయ్య, మధు, వినోద్, రామాంజి, రామ్మోహన్, సంజీవ, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు

## గిరిజన గురుకుల పాఠశాలలో నూతన ప్రవేశాలు, బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న 9 గిరిజన గురుకుల పాఠశాలలో 2025 -26 విద్యా సంవత్సరానికి 3వ తరగతిలో నూతన ప్రవేశాలు, 4,5,6,7,8,9 తరగతిలలో బ్యాక్ లాగ్ సీట్ల కోసం గిరిజన బాల ,బాలికల నుంచి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బి రామాంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాక్లాగ్ సీట్లు భర్తీ అని ఎస్టి విద్యార్థులతోనే భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గురుకుల పాఠశాలలో ఉన్న సీట్ల కంటే ఎక్కువ దరఖాస్తులు వస్తే జూన్ 4న అనంతపురంలోని నవోదయ కాలనీలో ఉన్న బాలికల పాఠశాలలో లాటరీ ద్వారా విద్యార్థుల ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలు, సమాచారం కోసం సంబంధిత ప్రిన్సిపాల్ ను వెంటనే సంప్రదించాలని ఆయన తెలిపారు.

## చిత్తూరు జిల్లాస్థాయి సమావేశంలో పాల్గొన్న చవ్వా రాజశేఖర్ రెడ్డి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:తిరుపతి లోకసభ పరిశీలకులు మేడా రఘునాథరెడ్డి, చిత్తూరు లోకసభ పరిశీలకులుగా చవ్వా రాజశేఖరరెడ్డిలు నియమితులయ్యారు. వారి పరిచయ కార్యక్రమంలో భాగంగా చిత్తూరు జిల్లాస్థాయి సమన్వయకర్తల సమావేశం సోమవారం తిరుపతి పీఎల్ఆర్ కన్వెన్షన్ హాలులో నిర్వహించారు. సమావేశంలో రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు భూమన కరణాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలను, నాయకులను, నియోజకవర్గ అధ్యక్షులను సమన్వయం చేస్తూ, పార్టీ బలోపేతం కోసం కృషి చేయడానికి పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిశీలకులను నియమించారని తెలిపారు. కావున పరిశీలకులు ఆ దిశగా ముందుకువెళ్లాలన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చిన సందర్భంగా జూన్ 4వ తేదీన 'వెన్నుపోటు దినోత్సవం'గా పరిగణించి రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు భూమన కరణాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు మేడా రఘునాథరెడ్డి, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు చవ్వా రాజశేఖరరెడ్డి, శాసనమండలి సభ్యులు కేఆర్‌జే భరత్, సిపాయి సుబ్రమణ్యం, రెడ్డెప్ప, ఆర్కే రోజా, నారాయణస్వామి, మధుసూధణ్, వెంకట గౌడ్, డాక్టర్ సునీల్ కుమార్, నూకతోటి రాజేష్, భూమన అభినయ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, విజయానందరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి శివశంకర్‌రెడ్డి, కృపా లక్ష్మి, తిరుపతి వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# న్యాయం జరిగే వరకూ పనులు జరగనివ్వం

**– రహదారి పనులు అడ్డుకున్న రైతులు**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : నూతనంగా చేపట్టిన ముదిగుబ్బ - పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కారణంగా అత్యంత విలువైన భూములు కోల్పోతున్నామని, అధికారికంగా స్థానిక మార్కెట్ ధర మేరకు పరిహారం అందించే వరకు రహదారి పనులు చేయనివ్వ మంటూ పలువురు రైతులు సోమవారం పట్టణ శివారులో చేపట్టిన జాతీయ రహదారి పనులను అడ్డుకున్నారు. పట్టణ శివారులో అధికారికంగా రిజిస్ట్రేషన్ మేరకు ఎకరా భూమి కోటి 30 లక్షలు విలువ చేస్తోందని, అటువంటి విలువైన భూములు కోల్పోతున్న తమకు అరకొరగా పరిహారం ప్రకటించడం దారుణమన్నారు. గతంలో పుట్టపర్తి - ముదిగుబ్బ జాతీయ రహదారి నిర్మాణం కొరకు తమకున్న భూమిలో సగానికి పైగా సేకరించడం జరిగిందని, ప్రస్తుతం నాలుగు వరుసల రహదారి, సర్వీస్ రోడ్డు ఏర్పాటు పేరిట మరింత భూమిని సేకరించడం వలన అత్యంత విలువైన మొత్తం భూమిని కోల్పోయే పరిస్థితి నెలకొందన్నారు. రెండు వరుసల రహదారి నిర్మాణానికి సేకరించిన భూమికి కేవలం రూ.9 లక్షల రూపాయలు మాత్రమే పరిహారం అందించాలని ప్రస్తుతం ఉన్న మొత్తం భూమిని సేకరిస్తూ వాటికి సంబంధించిన పరిహారాన్ని ప్రకటించడం లేదన్నారు. పట్టణ శివారులో అత్యంత విలువైన భూమిని కోల్పోతున్న తమకు ప్రభుత్వం పెద్ద ఎత్తున పరిహారం ప్రకటించాలంటూ గతంలో ఆర్బిట్రేషన్కు వెళ్లడం జరిగిందన్నారు. ఆ విషయం పెండింగ్ లోనే ఉండగా ప్రస్తుతం అదనంగా భూమి సేకరణ చేపట్టారని, గతంలో నష్టపోయామని, ప్రస్తుతం అదే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకున్న జీవనాధారం, అత్యంత విలువైన భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం కారణంగా తీవ్రంగా నష్టపోవాల్సి పరిస్థితి నెలకొందన్నారు. పట్టణ శివారులో అధికారికంగా ఉన్న భూమి విలువకు మించి పరిహారం అందివ్వాలి, ఎక్కువ పరిహారం అందిం చిన తమ భూములు రహదారి నిర్మాణానికి ఇవ్వమంటూ వారు పేర్కొన్నారు. తమ జీవనోపాధికి, తమ విలువైన భూములకు తమ భవిష్యత్తుకు అవకాశం కలిగేలా పరిహారం అందించాలన్నారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ నారాయణస్వామికి వినతిపత్రం అందజేశారు.

**భూ సమస్యపై అధికారులు చుట్టూ తిరుగుతున్నా**

# ఎవరూ పట్టించుకోవడం లేదు : సైనికుడు చౌడేష్

**– మేం బతికుండగా మా సమస్యలు పట్టించుకోరా అంటూ ఆవేదన**



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: దేశభద్రతలో విధులు నిర్వహిస్తున్న నేను మూడు సంవత్సరాలుగా మా భూమి సమస్య పరిష్కరించాలని, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్పందించి నా సమస్య పరిష్కరించాలని జవాన్ చౌడేష్ వేడుకున్నారు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన చౌడేష్ అనే జవాన్ పుట్టపర్తి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ ను కలిసి తన గోడు వెళ్ళబోసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. మురళి నాయక్ లాంటి జవాన్లు వీరమరణం పొందితే సంతాపం తెలిపేందుకు వచ్చే రాజకీయ నాయకులు మేము బతికి ఉండగా ఎందుకు మా సమస్యల గురించి పట్టించుకోవడం లేదన్నారు. మాజీ మంత్రి శంకర్ నారాయణ అండతో పాలసముద్రం పంచాయతీ రాగి మేకలపల్లి సర్వేనెంబర్ 11 లో మా భూమిని కబ్జా చేశారని, న్యాయం చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. సెలవు పై వచ్చిన నాకు ముఖ్య మంత్రి,ఉప ముఖ్యమంత్రిని కలి సేందుకు సమయం సరిపోవడం లేదన్నారు. న్యాయబద్ధంగా ఉన్న జవాన్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయలేకపోవడం బాధ కలిగిస్తోందన్నారు. దేశభద్రతలో ఉన్న ఒక సైనికుని కుటుంబానికి రక్షణ లేకుండా పోయిందా అంటూ నిట్టూర్చారు.నా తల్లిదండ్రిపై భూమి ఆక్రమించుకున్న వారు దాడి చేసినా కేసు నమోదు చేసిన పోలీసులు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా నాలాంటి సైనికుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

# పంటలు పండే భూములు పరిశ్రమలకు ఇవ్వం

**– తహశీల్దార్ ఆఫీస్ వద్ద కొండూరు రైతుల నిరసన**



లేపాక్షి, మేజర్ న్యూస్: ఏడాదికి మూడు పంటలు పండించే మా వ్యవసాయ భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వమే ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలకు ఇవ్వమని కొండూరు పంచా యతీ రైతులు తెగేసి చెప్పారు. సోమవారం పరిశ్రమల పేరుతో వేలాది ఎకరాలు రైతు ల నుండి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ప్రస్తుతం రైతుల అనుమతి లేకుండా సర్వే నిర్వహించడం పట్ల కొండూరు తిమ్మగాన పల్లె రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తాసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. రైతులు మాట్లాడుతూ తరతరాలుగా వారసత్వంగా వస్తున్న భూములలో ప్రస్తుతం మల్బరీ, మామిడి, చింత, జామ, నిమ్మ తో పాటు మల్బరీ షెడ్ కోళ్ల ఫారాలు, గొర్రెల ఫామ్ లో ఆ పొలా లలోనే నిర్మించుకొని ఆదర్శంగా బతుకుతున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా పంచాయతీ వ్యాప్తంగా కొన్ని వేల పాడి ఆవులు ద్వారా జీవనం చేసే కుటుంబాల పరిస్థితి ఏమిటన్నారు.అయితే ఈ నిరసనకు మద్దతు ఇచ్చిన సీపీఎం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, పెద్దన్న, సోమశేఖర్, నారాయణ నాయక్, మహిళా రైతులు అధికారులతో మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యవసాయ భూములు పరిశ్రమలకు ఇవ్వడం జరగ దన్నారు. అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షతోనే మా భూము ల సాధించుకుంటున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ అధికారులు కూడా గ్రామాలలో సభలు నిర్వహించి రైతుల అభిప్రాయాలు తీసుకోవడమే కాకుండా వారి భూభద్రతకు కృషి చేయాలన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కుమార్ రెడ్డి స్వామికి రైతులు విడివిడిగా వినుతులు అందజేశారు. అనంతరం కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న రైతులతో డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో అధికారులు సర్వే నిర్వహిస్తున్న మాట వాస్తవమని ప్రభుత్వం నిర్ణయానికి ప్రతి రైతు సహకరించి న్యాయబద్ధంగా భూముల అందిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. అంతేకాకుండా మీ సమస్యలను మీ వినతులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు.

## యోగాతో శారీరక దృఢత్వం



ధర్మవరం మేజర్ న్యూస్: యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతోపాటు శారీరక దృఢత్వాన్ని ఇస్తుందని గ్రంథాలయ అధికారిణి అంజలి సౌభ్యావతి తెలి పారు. స్థానిక గ్రంథాలయంలో సోమవారం ఉచిత శిక్షణ కార్యక్రమంలో భాగంగా యోగాతోపాటు తెలుగు, ఆంగ్లంపై మెళుకువలు తెలియజేశారు. గ్రంథాలయంలో చదువు, పోటీపరీక్షలు, వివిధ విభాగాలకు చెందిన అంశాలకు గల పుస్తకాలు కూడా ఉచితంగా లభిస్తాయన్నారు.. అంతేకాకుండా సభ్యత్వం కూడా నిర్వాహిసు బిన్నామని కేవలం ఆధార్కార్డు జిరాక్స్ ఇచ్చినచో, రుసుం దాతల ద్వారా సేకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయసిబ్బంది రమణానాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాదర్ పాల్గొన్నారు.

## నూతన తెదేపా మండల కన్వీనర్‌కు అభినందనల వెల్లువ




సోమందేపల్లి, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో జరిగిన మినీ మహానాడులో సోమందేపల్లి మండల తేదేపా నూతన కన్వీనర్ గా నడింపల్లి వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక తేదేపా కార్యాలయంలో వెంకటెష్ కు పలువురు పూలమాలలు వేసి శుభాకాంక్షలతో అభినందనలు తెలియజేశారు. ఆయనకు తదేపా నాయకులు, తెదేపా కోసం పాటు పడదామని అభివృద్ధి పథంలో పార్టీని బలోపేతం చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి కన్వీనర్ సిద్ధలింగప్ప, మండల తోగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షులు సిసి హరి, హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, నియోజకవర్గ తేదేపా కార్యదర్శి సూర్యనారాయణ, జనసైనికుడు గంగాధర్, రంగన గోపాల్, గట్టు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నాయకురాలికి నివాళులు



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండలంలోని మాగేచెరువు పంచాయితీ, రంగేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పర నారాయణప్ప భార్య ఉప్పర రత్నమ్మ(55) అనారోగ్యంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణం పొందినారు. నేడు పార్థివ దేహానికి "నివాళులు" అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన సోమందేపల్లి మండల మాజీ జడ్పీటీసీ వెంకటరమణ, మాగేచెరువు సర్పంచ్ బి నరసింహులు, నాగరాజు, సివెన్ రామాంజినేయులు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

### – సీపీఐ, ప్లంబర్ అసోషియేషన్ నాయకులు

ధర్మవరం మేజర్ న్యూస్:కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహించడం లేదని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మునుగు మధు పేర్కొన్నారు. ఏఐటీయూసీ, ప్లంబర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో 6వ రోజు సోమవారం రిలేదీక్షలలో భాగంగా తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వంటవార్పు చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ...మూడునెలల నుంచి ప్లంబర్స్ అండ్ ఎలక్షన్స్ కార్మికుల సమస్యలపై సీపీఐ, ఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చే ప్రభుత్వ అధికారులు దృష్టికితీసుకుని వెళ్లారి సమస్యలు గురించి అధికారులకు విన్నవించలేకపోతున్నారు. ఇంకా ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు జరిగాయి. అయినా రెవిన్యూ అధికారులు స్పందించారు.కార్మికులకు న్యాయం జరిగే వరకు ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కార్మిక సంఘం నాయకులు ఎర్రం శెట్టి రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వెంకటస్వామి, ప్లంబర్ అసోసియేషన్ అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి అంజనేయులు, తాజుద్దీన్, రామకృష్ణ, రామసుబ్బయ్య, సురేంద్ర, మసూద్, వేణుగోపాల్, ఓబులేసు, నాగేంద్ర, చిన్న, జనార్దన్, మహిళా సమైక్య నాయకురాలు లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మలు పాల్గొన్నారు.



# మంత్రి చొరవతో తీరిన పట్టణ దాహార్తి : ఎంపీపీ

మడిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్ర వైద్య విద్యా శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మండలం లో తాగునీటి సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, అందులో భాగంగా మండల కేంద్ర ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య పరిష్కారానికి మండల నిధులతో రెండు కొత్త విద్యుత్ మోటార్లను సోమవారం నుండి ప్రారంభించినట్లు ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ తెలిపారు. నానాటికీ పెరిగిపోతున్న పట్టణ జనాభా నీటి అవసరాలు తీర్చడానికి, పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి, మంత్రి ఆదేశాల మేరకు మండల నిధుల ద్వారా రెండు కొత్త విద్యుత్ మోటార్లను స్థానిక సత్య సాయి నీటి సరఫరా సంపులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా మండల వ్యాప్తంగా 13 లక్షల లీటర్ల నీటిని సేకరించడం, సరఫరా చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. సత్యసాయి రక్షిత మంచినీటి పథకం ద్వారా చాలినంత మేర నీటి సరఫరా అవుతున్న వాటిని సేకరించడానికి గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్లు చాలక పోవడంతో, ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడే వారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన మంత్రి ఆదేశాల మేరకు వీటిని



యుద్ధ ప్రతి పాదికన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యంత విలువైన నీటిని వృధా చేయక ప్రజలు సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు వెంక టరెడ్డి, కృష్ణమూర్తి యాదవ్, ఎంపీటీసీ మంజునాథ్, కుర్లాళ్లపల్లి సర్పంచ్ నాగభూషణ, రవీందర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, గడ్డం మోహన్ యాదవ్, పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి ఆధ్వర్యంలో మహానాడుకు తరలనున్న తెదేపా శ్రేణులు

### – గోరంట్ల మండలానికి 30 బస్సులు – కార్యకర్తలకు అల్పాహారం ఏర్పాటు చేయనున్న బాలకృష్ణ చౌదరి

గోరంట్ల, మేజర్ న్యూస్ : తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యకర్తలు ఈ నెల 27, 28, 29వ తేదీలలో కడపలో నిర్వహిస్తున్న సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత ఆధ్వర్యంలో భారీ ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లడానికి ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పెనుకొండ నియోజక వర్గంలోని పెనుకొండ, గోరంట్ల, సోమందేపల్లి, రొద్దం, పరిగి మండలాలకు 120 బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు కన్వీనర్ బాలకృష్ణ చౌదరి తెలిపారు. గోరంట్ల మండలానికే 30 బస్సులు ఏర్పాటు చేసినట్లు మండల అయన తెలుపుతూ పట్టణంలోని టిడిపి కార్య లయంలో మండలంలోని తెలుగు దేశం పార్టీ డీలర్లు, నాయకులు కార్యకర్తలు, బూత్ ఇన్చార్జి లతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కడప నిర్వహించే మహానాడు కార్యక్రమ విజయ వంతం చేయాలని పిలుపు ఇచ్చారు. అలాగే 29వ తేదీ మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గం నుండి బస్సులలో బయలు దేరుతున్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు గురువారం ఉదయం ఆల్పాహారం (టిఫిన్) గోరంట్ల మండల టీడీపీ కన్వీనర్



బాలక్రిష్ణ చౌదరీ ఏర్పాట్లు చేస్తున్నారు. అందుకోసం కోసం జీనంవాండ్ల పల్లి మారెమ్మగుడి దేవస్థానం వద్ద స్థల పరిశీలన చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన తరలి వెళు తున్న వారికి టిఫిన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు గోరంట్ల మండల కన్వీనర్ బాలక్రిష్ణ చౌదరి తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాసులు, బాబుల్ రెడ్డి, నరేష్, ఉత్తమ రెడ్డి, టిడిపి నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ నిమ్మల శ్రీధర్, బెల్లాల చెరువు చంద్ర, నిడిమామిడప్ప, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పంపిణీకి సిద్ధమైన విత్తన వేరుశనగ

### – రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

రాప్తాడు మేజర్ న్యూస్ :మండలంలో వ్యవసాయ అధికారులు విత్తన వేరుశనగను పంపిణీకి సిద్ధం చేశారు. సోమవారం వ్యవసాయ అధికారులు మండల తెదేపా నాయకులు పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చేరిన విత్తనం వేరుశనగను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులందరికీ రాయితీ రూపంలో విత్తన వేరుశనగను అందించేందుకు ఏర్పాటు చేసిందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . ఒక్కొక్క రైతుకు పాసు పుస్తకానికి మూడు బస్తాల విత్తన వేరుశనగను రాయితీలో అందిస్తారని మార్కెట్లో ఒక బస్తా 3100 రూపాయలు ఉండగా ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఒక బస్తా1860 రూపాయలకు అందిస్తుందని సూచించారు. విత్తన వేరుశనగ నాణ్యత లేకపోతే రైతులు వెనక్కి తీసుకొని రావాలని నాణ్యమైన ఇతను వేరుశనగనే



అధికారులు రైతులకు పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాకే తిరుపాల్ ఏవో శ్రీవాణి , ఏఈఓ రంజిత , వి ఏ శ్రీనివాసులు ,వి ఎస్ ఓ సోనీ అగ్రికల్చర్ అధికారి అంజన్ రెడ్డి , జూటూరు రామకృష్ణ, ముత్యాలు ,తలారి శివ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సోషల్ మీడియా పట్టణ అధ్యక్షుడిగా ఆనంద్..

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : వైకాపా సోషల్ మీడియా పట్టణ అధ్యక్షుడిగా బోయ ఆనందును ఏకగ్రీవంగా జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా, నియోజకవర్గ, సమన్వయకర్త కే.వీ ఉషాశ్రీ చరణ్ ఎన్నిక చేయడం జరిగింది. మండలం అనుబంధ సంఘాల ఎంపికలో భాగంగా చాకర్లపల్లి కి చెందిన బోయ ఆనంద్ ను సోషల్ మీడియా పట్టణ అధ్యక్షునిగా మాగే చెరువు డాక్టర్ బాబు, డాక్టర్ వింగ్ అధ్యక్షునిగా ఎన్నిక అయిన సందర్భంగా చాకర్లపల్లి ఆనంద్ ఇంటి వద్ద ఇరువురిని దుశ్శాలువతో సన్మానించడం జరిగింది. సన్మానించిన వారిలో రంగేపల్లి ఏ నరసింహమూర్తి మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొత్తపల్లి కె మురళీమోహన్ యూత్ అధ్యక్షుడు మాగే చెరువు బి.గోపాల్, వైసీపీ సీనియర్ లీడర్ రంగేపల్లి టీ నాగరాజు వైసీపీ సీనియర్ లీడర్ నాయకులు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ సన్మానిం చడం జరిగింది అందుకు ఎంపికైన వారిద్దరూ పార్టీకి కష్టపడి వైఎస్ఆర్పి గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు వారు మా ఎంపికకు సహకరించిన మండలంలోని కార్యకర్తలకు నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.



## భూ సమస్య పరిష్కరించాలని ఫిర్యాదు




నల్లచెరువు, మేజర్ న్యూస్ :తమ భూ సమస్య పరిష్కరించాలని ఇరువురు మహిళలు సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు. తమ భూ సమస్యను పరిష్కరించి తమ భూమిని తమ ఖాతా లో ఎక్కించి తగు న్యాయం చేయాలని గ్రీవెన్స్ లో ఇద్దరు మహిళలు విన్నవించు కొన్నారు. తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఫిర్యాదు దారులు మాట్లాడుతూ మండల పరిధిలోని ఎం .అగ్రహారం పంచాయతీ లో నివాసముండే పద్మావతి, సుబ్బమ్మ లకు మద్దిమడుగు రెవిన్యూ గ్రామంలో భూమి ఉంది. ఇరువురికి వారి భర్తల ద్వారా భూమి సంక్రమించింది. అయితే 45 సెంట్లు భూమిని తమ పాసు పుస్తకాలలో నమోదు చేయాలని గత కొన్ని నెలలుగా అధికారులు పట్టించుకోవడం లేదని మహిళలు ఆరోపించారు.

## తాగునీటి సమస్య తీర్చాలని వినతి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో గల సత్యమ్మ వీధి, జామియా మసీదు ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సోమవారం బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, హరి తాహసిల్దార్ అనంతచారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ చాలాకాలంగా తాగునీటి ఎద్దడి ఉందని సంబంధిత అధికారు లకు తెలిపిన పట్టించుకోలేదని తాసిల్దార్ దృష్టికి తెచ్చారు. జల్ జీవన్ మిషన్ నిధులు ఉపయోగించి యుద్ధ ప్రాతిపదికన తాగునీటి సమస్య తీర్చాలని కోరారు. అలాగే వాటర్ మాన్ సరిగా విధులు నిర్వహించలేదని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్య తీర్చాలని తెలిపారు.

## రహదారికి హద్దులు ఏర్పాటు



కదిరి రూరల్, మేజర్ న్యూస్ :ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు సోమవారం కదిరి మండలంలోని మొటుకుపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న కాలేపల్లి మెయిన్ రహదారి నుంచి కౌలేపల్లి గ్రామం లోకి వెళ్లే రోడ్డు ఆక్రమణకు గురైంది. గ్రామస్తుల ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎంపీడీవో పోలప్ప, వీఆర్వో మోహన్, పంచాయతీ కార్యదర్శి శైలజ, హర్షద్ కుమార్, హుమేరాల తో కలిసి రహదారికి హద్దులు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక నాయకులు పివిఆర్ గణేష్ ,చంద్ర, మనోహర్, జయ, పవన్ తదితర నాయకులు ప్రజలకు నచ్చజెప్పి ఆక్రమణలు తొలగింపులో పాల్గొన్నారు.

## శ్రీశైలంకు బస్సు సౌకర్యం ఏర్పాటు



కదిరి, మేజర్ న్యూస్ :కదిరి నుంచి తాడిపత్రి మీదుగా నడుస్తున్న శ్రీశైలం సూపర్ లగ్జరీ బస్సు సర్వీసును పులివెందుల,వేంపల్లి,కడప,మైదుకూరు, నంద్యాల మీదుగా శ్రీశైలంనకు బస్సు ను నడుపుతున్నట్లు కదిరి డిపో మేనేజర్ బి.మై నోద్దీన్ తెలిపారు. ఈ బస్సు కదిరి ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రతి రోజు రాత్రి 7.30 గంటలకు బయలుదేరి, ఉదయం: 6.15 కి శ్రీశైలం చేరుతుందన్నారు. తిరిగి శ్రీశైలం నందు అదే రోజు రాత్రి 6.30 గంటలకు బయలు దేరి కదిరి కి కడప ద్వారా ఉదయం 5.30 కి చేరుకుంటుంది. ఇందులో పెద్దలకు రూ.830 ,సీనియర్ సిటిజన్లకు రూ.630 వసూలు చేయబడును. ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కలదు. మిగతా సమాచారం కోసం 9959225860 కి సంప్రదించి తెలుసుకో వచ్చని డిపో మేనేజర్ తెలిపారు. భక్తులు ఈ సౌకర్యము ను సద్వినియోగం చేసుకోవాలని డిఎం కోరారు.

## ఎల్లోటి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు కళ్ళు మరి గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్లోటి గ్రామంలో గ్రామ సర్పంచ్ గంగమ్మ నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం గ్రామ ప్రజల తాగునీటి అవసరాలకై బోర్ వేయడంతో పుష్కలంగా నీరు లభించడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, గుండుమల తిప్పే స్వామికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్ళు మరి సర్పంచ్ గంగమ్మ నాగరాజు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎకరాకు ఐదు బస్తాల వేరుశనగను సబ్సిడీతో పంపిణీ చేయాలి

### – కెపిఎస్ జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యుడు యోగానంద



మడకశిర మేజర్ న్యూస్: నియోజకవర్గ రైతులకు ఎకరాకు ఐదు బస్తాల సబ్సిడీతో కూడిన వేరుశనగన ను పంపిణీ చేయాలని కెపిఎస్ జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యులు యోగానంద తెలిపారు. స్థానిక పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, రైతులతో కలిసి వారు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలోని . సీనియర్ అసిస్టెంట్ మురళీధర్ కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా.కెపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు యోగానంద మాట్లాడుతూ, నియోజకవర్గంలోని రైతులు వేరుశనగ పంటను అత్యధికంగా సాగు చేస్తున్నారన్నారు.. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో నియోజకవర్గ రైతులు పొలాలను దుక్కి దున్ని విత్తనాలను విత్తడానికి రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు.. కూటమి ప్రభుత్వం రైతులకు 90% సబ్సిడీతో ఒక ఎకరకు ఐదు బస్తాలు చొప్పున నాణ్యమైన విత్తనాలను రైతులకు అందజేసి వారిని ఆదుకోవాలన్నారు.. కూటమి ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం మాని సబ్సిడీతో రైతులకు వేరుశనగ పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కేవి రామాంజనేయులు, ఏపీ ఎంఆర్పీఎస్ రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెస్ రఘు, ఎమ్మార్పీఎస్ నాయకుడు ఉగ్ర నరసింహప్ప, రవి తదితరులు పాల్గొన్నారు.

# మనిషి జీవితంలో యోగా ఒక భాగం కావాలి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : జీవితంలో ప్రతి ఒక్కరికి యోగా ఒక భాగం కావాలని, రోజువారీ యోగతో మానవాళికి ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని, మానసిక ఒత్తిడి. ఆందోళనలను తగ్గించి ప్రశాంత కరమైన జీవితం యోగాతోనే సాధ్యమని తహ సిల్దార్ రవికుమార్, ఎంపీడీవో రఘునాథ గుప్తాలన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా వారోత్సవాల్లో భాగంగా యోగ కార్యక్రమం నిర్వహించారు. యోగా గురువు అందరితో ఆసనాలు వేయించారు.ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు ఒక నెలపాటు నిర్వహిస్తున్న యోగా శిక్షణ కార్యక్రమం ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి పంచాయతీలో అందరికీ అందుబాటులో యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహణ ఉందని, రోజువారీ నిర్వహణ ప్రక్రియలో భాగంగా యోగాను చేర్చుకోవడం వల్ల అనారోగ్యాలు సైతం దరిచేరవన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బేకరీ నాగరాజు, మండల యువత అధ్యక్షులు గుత్త ప్రసాద్, సతీష్ చౌదరి, భరత్, కార్యాలయ సిబ్బంది రవి పతి పలువురు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట జన్మదిన వేడుకలకు తరలిరండి



నల్లమాడ, మేజర్ న్యూస్: పుట్టపర్తి నియోజ కవర్గ మాజీ శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించ నున్నట్లు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చిట్టి పాల ఆదినారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ పొరకల వెంకట రమణ తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి శ్రేణులు తరలివచ్చి మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## విద్యార్థులకు టిసిలు ఇవ్వడానికి డబ్బులు వసూలు చేస్తున్న హెచ్ఎంల పైన చర్యలు తీసుకోవాలి

### – పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్




హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని స్థానిక ఎంఈఓ కార్యాలయంలో పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు టీసీలు ఇవ్వడానికి డబ్బులు వసూలు చేస్తున్న హెచ్ఎం లపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ 1 గంగప్ప, ఎంఈఓ 2 ప్రసన్న లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు టీసీలు ఇవ్వడానికి విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. ఒక్కొక్క విద్యార్థి దగ్గర నుంచి 200 నుంచి 500 వరకు డబ్బులు ఇస్తేనే మీకు టీసీలు ఇస్తామని పాఠశాల హెచ్ఎంలు అంటున్నారు. ఈ డబ్బులు ఎందుకు కట్టాలి అని తల్లితండ్రులు అడగగా పాఠశాల అభివృద్ధి చేయడానికి ఈ డబ్బులు వసూలు చేస్తున్నామని చెప్తున్నారు అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నందీశ్ , పట్టణ నాయకులు రాజా, వలిసాబ్ ,ఆరిఫ్ పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం..



లేపాక్షి, మేజర్ న్యూస్: ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు ప్రతిరోజు ఉదయం యోగ ఎంతో సంపూర్ణ ఆరోగ్యం అందిస్తుందని ప్రతి ఒక్కరు యోగాన్ని దినచర్యగా ఉంచుకోవాలని తాసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఆయుర్వేద డాక్టర్ సాహితీ సూచిం చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్న ఉద్దేశ్యంతో అధికారుల ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. నంది విగ్రహం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా శిక్షణా తరగతులు జరుగుతున్న ఈ నేపద్యంలో మరింత ప్రచారం చేయడం వలన యోగాపై మరింత ఆసక్తిని పెంచే విధంగా ర్యాలీ లో అవగాహన కల్పించడం జరిగిందని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కుమార్ స్వామి రెడ్డి, యోగా ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

## తవ్వారు – వదిలేసారు..



పరిగి మేజర్ న్యూస్: ధనాపురం జాతీయ రహదారి పక్కన గ్రామానికి అనుకొని కేబుల్స్ నెట్వర్క్ సిబ్బంది 5అడుగులు వెడల్పు 6అడుగులు లోతు తవ్వారు. మరమ్మత్తులు పూర్తవ్వగానే గుంతను అలాగే వదిలేశారు దాదాపుగా 8 నెలలు అవుతున్నా అధికారులు కూడా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.ఈ రోడ్డుపై రోజు వందల ద్విచక్ర వాహనాల అవసరాలు నిమిత్తం వాహనదారులు రాత్రి సమయంలో కియోకి వెళ్లే యువకులు ప్రయాణిస్తూ ఉంటారు. ఏ క్షణమైనా ప్రమాదం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికారులు కేబుల్ నెట్వర్క్ సంస్థ వాళ్ళ నిర్లక్ష్యంతో ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందో అని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

## యోగాంధ్ర క్యాంపెయిన్‌లో

# అనంతపురం జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

### -జిల్లా ప్రజలంతా యోగాని నిత్యం అభ్యసించాలి - కలెక్టర్ వినోద్ కుమార్.వి

### - తాడిపత్రిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి, ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్: యోగాంధ్ర క్యాంపెయిన్ లో రాష్ట్రంలో అనంతపురం జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం తాడిపత్రి పట్టణంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం దగ్గర యోగాంధ్ర- 2025లో భాగంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. యోగా మాస్టర్ అందరి చేత యోగాసనాలు వేయించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. అందులో భాగంగా తాడిపత్రి పట్టణంలోని పురాతనమైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం దగ్గర యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించుకోవడం జరిగిందన్నారు.మంచి ఆలోచనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగాంధ్ర కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరుస్ఫూర్తిగా తీసుకోవాలని, అందరూ ఆరోగ్యాన్ని బాగా ఉంచుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో అనంతపురం జిల్లాని



అగ్రస్థానంలోనిలపాలని, నిరంతరం ప్రతి ఒక్కరూ యోగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలను జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన గుత్తి కోట, తాడిపత్రిలోని శ్రీ చింతల వెంకటరమణ దేవాలయం మరియు అనంతపురంలోని శిల్పారామంలో కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.తాడిపత్రిలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల స్థానిక ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తరువాత శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి, పార్వతి దేవి అమ్మవార్లను, శ్రీరామచంద్రుడు మూర్తిని జిల్లా కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు జిల్లా కలెక్టర్ కి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, మున్సిపల్ వైస్ చైర్మన్స్ తలారి అరుణ, షేక్షావలి, ఆర్డీఓ కేశవనాయుడు, ఎస్డిసి మల్లికార్జునుడు, డిఐపిఆర్ఓ పి.గురుస్వామిశెట్టి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డ్వామా పిడి సలీం భాష, ఎంపీడీవో ఫజిల్, ఈఓఆర్డీ వెంకటేష్, జనసేన నాయకుడు శ్రీకాంత్ రెడ్డి, వివేకానంద యోగ సెంటర్ గురువు వై.ఆంజనేయులు, యోగ సెంటర్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, యోగ గురువు డాక్టర్ శ్రీనివాసులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన పలు వైఎస్ఆర్సిపి కుటుంబాలు

### - పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల



మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆమిదాల గొంది గ్రామపంచాయతీ పరిధిలోని ఏఆర్ రొప్పం గ్రామానికి చెందిన పలు కుటుంబాలు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యం లో తెదేపాలో చేరారు. స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెదేపా కార్యాలయంలో సోమవారం పార్టీలోకి చేరిన కుటుంబాలకు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు అదేవిధంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నియోజకవర్గ అభివృద్ధికి అ హార్నిశలు కృషి చేస్తూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఆర్ అనంతపురం వద్ద డిఫెన్స్ పరిశ్రమలు, బుల్లసముద్రం వద్ద సోలార్ పార్క్ , లేపాక్షి మడకశిర మధ్యలో హెచ్ ఏ ఎల్ పరిశ్రమలకై పదివేల ఎకరాలలో పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో నియోజకవర్గం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. అదేవిధంగా అర్హులైన రైతులకు ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ వంటి అభివృద్ధి పనులను చేస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, గుండుమల తిప్పేస్వామి పాలన మెచ్చి తెదేపాలో చేరామన్నారు. గత వైసిపి పాలనలో ఐదు సంవత్సరాలలో నియోజకవర్గంలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో పంచాయతీలను, గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సదుద్దేశంతో తెలుగుదేశం పార్టీలో చేరామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, పరిశీలకులు శివప్రసాద్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు రాజా, ఉమాశంకర్ ,ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్,క్లస్టర్ ఇన్చార్జులు నరేష్, నాగరాజు, నాగరాజు,బాబు, యూనిట్ ఇన్చార్జ్ రామచంద్ర, భాస్కర్ రెడ్డి, గిరి, నరసే గౌడ్, గోపాల్ రెడ్డి,ముత్యాలప్ప పాల్గొన్నారు.

## ఘనంగా కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో పల్లకి సేవ

ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవస్థానం నందు సోమవారం సాయంత్రం ఉయ్యలోత్సవం పల్లకి సేవ నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కైప ద్వారకనాథ్ శర్మ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం 7. 00 గంటలకు శివ భక్తాదుల మధ్య ఉయ్యాలోత్సవంతో పాటు పల్లకి సేవ వంటి కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో వేద పండితుల సమక్షంలో పల్లకి సేవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవానికి ఉభయ సేవ కర్తలుగా శ్రీ బుగ్గ ప్రతాప్ వీరి ధర్మపత్ని లావణ్య కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. పట్టణంలోని అమ్మవారి స్వామి వారి భక్తులందరూ ఈ మహెూన్నతమైన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి సేవలో తరించారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడానికి దేవాలయ శివ భక్తాదులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
శింగనమల ఇంచార్జి, శింగనమల,
నార్పల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం,
యల్లనూరు, పుట్లూరు

## ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి..

### - ఎస్పీ రత్న




పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 70,ఫిర్యాదులు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ వి.రత్న సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదు వేదికలో, కుటుంబ కలహాలు, భూతగాదాలు, అత్తారింటికి వేధింపులు, ఆన్లైన్ మోసాలు, తదితర సమస్యలపై ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, లీగల్ అడ్వైజర్ సాయినాథ్, రెడ్డి, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## రుద్రంపేట పంచాయతీలోని సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం రుద్రంపేట పంచాయతీలోని పలు సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో అనంతపురం సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ రుద్రంపేట పంచాయతీలో గత కొన్నేళ్లుగా పలు సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పంచాయతీ లో ఉన్న కాలనీలలో ప్రజలకు త్రాగడానికి సాయిబాబా వాటర్ ఇవ్వాలని, పివికెకె కాలేజ్ వెనకవైపు ఉన్న హాస్టల్లో నుంచి డ్రైనేజీ వాటర్ మొత్తం ఓపెన్ గా ఉండడం చేత పక్కనే ఆనుకొని ఉన్న చుట్టుపక్క ఇళ్ళని వాసన చుట్టుముట్టి అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. అలాగే చైతన్య కాలనీకి వెళ్లడానికి ప్రధాన రోడ్డు ఏర్పాటు చేయాలని, విమల ఫారుక్ నగర్ మెయిన్ రోడ్ లో ఉన్న సైడ్ కాలువలో చికెన్ డస్ట్ అంత వేయడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వస్తుందని దాంతో అటుగా వెళ్లే ప్రయాణికులంతా ఇబ్బంది పడుతున్నారు వెంటనే కాల్వలు క్లీన్ చేయాలని కోరారు. అజయ్ ఘోష్ కాలనీలో పోలేరమ్మ గుడి దగ్గర కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని, ఈ కాలనీలో ప్రజలకు అర్ధగంట మాత్రమే కులం ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారని ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు మంచినీటి సమస్య గురించి అడిగిన పట్టించుకోవడంలేదని విమర్శించారు. రుద్రంపేట పంచాయతీ సెక్రెటరీ హిదయతుల్లా కి వినతి పత్రం ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అధికారి మాట్లాడుతూ ఈ సమస్యలన్నీ వీలైనంత తొందరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు రుద్రంపేట పంచాయతీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పంచాయతీ ఆఫీస్ వద్ద ఆందోళన నిర్వహిస్తామని అధికారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు ఇర్ఫాన్, లతీఫ్, రుద్రంపేట పంచాయతీ సిపిఎం పార్టీ నాయకులు షేక్ అజాం భాష, ఆదినారాయణ, కృష్ణవేణి, గఫూర్, వులిగప్ప, ఆది, నల్లప్ప అక్కులప్ప, నారాయణ స్వామి, కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల హక్కుల చట్టం పుస్తక ఆవిష్కరణ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : 2016 దివ్యాంగుల హక్కుల చట్టం, తెలుగు అనువాదం పుస్తకాన్ని గుంతకల్లు డిఎస్పి శ్రీనివాస్ ఆవిష్కరించడం జరిగింది. సోమవారం అనంతపురం ఎస్పీ ఆఫీస్ నందు జిపిఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) నందు 2016 దివ్యాంగుల హక్కుల చట్టం తెలుగు అనువాదం పుస్తకాన్ని గుంతకల్ డిఎస్పి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చాలా చోట్ల వికలాంగులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలపై ఎస్పీ ఆఫీసు నందు డి.ఎస్.పి గారితో వివరించి సంబంధిత బాధితులు తీసుకువచ్చిన అర్జీలను ఇప్పివ్వడం జరిగింది. స్పందించిన కళ్యాణదుర్గం డిఎస్పీ, రాప్తాడు డిఎస్పి, అలాగే అనంతపురం ఫోర్త్ టౌన్, కూడేరు సిఐ కి బాధితుల అర్జీలను రెఫర్ చేసి సంబంధిత స్టేషన్ వాళ్ళ తో మాట్లాడడం జరిగింది. అలాగే 2016 దివ్యాంగుల హక్కుల చట్టంలోని అట్రాసిటీలోని 92 సెక్షన్ కు సంబంధించి వెంటనే ఎఫ్ ఐ ఆర్ కట్టి సంబంధిత బాధితులకు న్యాయం చేయాలని ఉమ్మడి జిల్లా కో- ఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి డిఎస్పీ తో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అనంతపురం జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి న్యాయ సలహాదారుడు జెన్నే ఆనంద్, వికలాంగుల సహాయకుడు సుధాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్షన్న, ఇతర దివ్యాంగులు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా కలప అక్రమ రవాణా



పరిగి మేజర్ న్యూస్: మండలంలో ప్రతిరోజు అక్రమంగా పెద్ద వృక్షాలను విచ్చలవిడిగా నరికి అక్రమ రవాణా చేస్తూ జోబులు నిపుకొంటున్నారు. చెట్లను నరకడానికి గాను సంబంధిత కంట్రాక్టర్ వెనుకాడడం లేదు కొందరు కలప మాఫియా బ్యాచ్. మరికొంత మంది రజినీకాంత్ నటించిన శివాజీ సినిమాలో మాదిరి ప్రజలకు సేవచేసే వారిలా పైకి కనిపించి సోషల్ మీడియాలో వారికి వారే గొప్పలు చెప్పుకోవడం, పైకి నీతివాక్యాలు చెప్పుకోవటం మానవ హక్కుల సంఘం పెట్టుకొని దోచుకోవడం బ్లాక్ మెయిల్ చేయడం. ఇటీవలే ఒక సంస్థలో 10 లక్షలు డిమాండ్ చేయడంతో వీరి వ్యవహారం బయటపడింది. వీరి ఆగడాలకు అడ్డుఆదుపే లేకుండా పోతుంది. పద్ధతి మార్చుకోకపోతే వారి ఫోటోలు పెట్టి మరో కథనంలో పూర్తి వివరాలు తెలియజేస్తాం.

# రాజకీయ స్వామ్యం రాజ్యమేలడం వ్యవస్థకే తీవ్ర నష్టం

### – రాజ్యాంగం పట్ల ప్రజలు కనీస అవగాహన పెంచుకోవాలి
### – ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మంచాల రామకృష్ణారెడ్డి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** :రాజ్యాంగం ప్రకారం ప్రజలు యజమానులుగా పాలించవలసిన స్థానంలో రాజకీయ స్వామ్యం రాజ్యమేలుతున్నదని తత్ఫలితంగా వ్యవస్థకు తీవ్రమైన నష్టం కలిగిందని హెచ్చరిస్తూ రాజకీయ స్వామ్యం వద్దనీ, ప్రజాస్వామ్యం కావాలని, అందుకు ప్రజలు రాజ్యాంగం పట్ల కనీస అవగాహన పెంచుకోవాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మంచాల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని స్థానిక విద్యుత్ నగర్ సర్కిల్ లోని ఎస్. జె .టవర్స్ లో "రాజ్యాంగం కనీస అవగాహన అంశంపై సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కే అల్తాఫ్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర అధ్యక్షులు మంచాల రామకృష్ణారెడ్డి ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీం, జిల్లా గౌరవాధ్యక్షులు సయ్యద్ అమీర్ , జిల్లా కోర్ కమిటీ కన్వీనర్ డాక్టర్ శంకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆకుమల రహీం మాట్లాడుతూ స్వాతంత్రానంతరము పరిపాలన సౌలభ్యం కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సారధ్యంలో చక్కటి రాజ్యాంగాన్ని రూపొందించుకొని ఒక పవిత్ర గ్రంథం గా అమలు చేసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా శాసన, పరిపాలన, న్యాయనిబంధనలు ప్రధానమైనవని, ప్రజలందరికీ ఆర్థిక, రాజకీయ న్యాయం అందించే అందించేటందుకు తగిన సామాజిక వ్యవస్థ ద్వారా ఆదేశిక సూత్రాలు 38 ప్రకారం ప్రజా సంక్షేమానికి కృషి చేయాలన్నారు.ప్రజలలో ప్రశ్నించే చైతన్యం లేకపోవడం వలన ఆదేశిక సూత్రాలు సక్రమంగా అమలు జరగడం లేదన్నారు. ప్రజాస్వామ్యం కాస్త రాజకీయ స్వామ్యంగా మారిందని, ఇప్పుడు ప్రజాప్రతినిధులు,, ఉద్యోగులు యజమానులై, ప్రజలు సేవకులుగా చేతులు కట్టుకొని నిల్చున్నారు. రాజ్యాంగం పట్ల ప్రజల్లో అవగాహన పెరిగి ప్రశ్నించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం అమలు జరుగుతుందని,అందుకు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మీ ముందుకు వస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కే. సుబ్బరాయుడు, బాబా ఫక్రుద్దీన్, ప్రధాన కార్యదర్శి ఎం సాంబశివుడు ,కోశాధికారి టివి రెడ్డి, ఈశ్వరయ్య, నాగభూషణం, కేఎల్ఎన్ ప్రసాద్ ,బీమ్సేన్ రావు ,చాంద్ భాషా, ఎస్ పరమేశ్వర రావు, బాలకృష్ణ ,బసప్ప,విజయ భాస్కర్ రెడ్డి ,సూర్యనారాయణ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### – కరపత్రాల ఆవిష్కరణలో జిల్లా అధ్యక్షులు వి. రామకృష్ణ పిలుపు



అనంతపురం మేజర్ న్యూస్ : ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం అనంతపురం జిల్లా మహాసభలను జూన్ 8న జిల్లా కేంద్రంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వి. రామకృష్ణ తెలిపారు. మహసభ కరపత్రాలను సోమవారం నగర శివారులోనే రుద్రంపేట పంచాయతీలోని విమల ఫరూక్ నగర్ సిపిఐ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో వ్యవసాయం, చేనేత రంగాల తర్వాత అత్యధికంగా ప్రజలు భవన నిర్మాణరంగం పైనే ఆధారపడి జీవిస్తున్నారని, అయితే గత కొన్ని సంవత్సరాలుగా ముడి సరుకుల పెరుగుదల, గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన నూతన ఇసుక విధానం, కరోనా లాక్ డౌన్ తో భవన నిర్మాణరంగ కార్మికులు పనులు దొరక్క.. ఆర్థికంగా కూదేలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డు నిధులను సైతం గత ప్రభుత్వం దారి మళ్లించి కార్మికుల అందాల్సిన ప్రయోజనాలను అందకుండా చేసిందని విమర్శించారు. ఎన్నికల ముందు కూటమి నాయకులు తాము అధికారంలోకి వస్తే భవన నిర్మాణ రంగంలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని, సంక్షేమ బోర్డులో పునరుద్ధరించి.. క్లెయిమ్ లు చెల్లిస్తామని... వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన ఎక్కువ కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునరుద్ధరణ,బోర్డు లో ఉన్న ప్రస్తుతం రూ .4293 కోట్ల నిధులను మళ్లించకుండా, పెండింగ్లో ఉన్న 50వేల క్లైమ్ లు వెంటనే పరిష్కరించాలని, 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ సదుపాయం కల్పన సాధన కోసం భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన కు జూన్ 8న నిర్వహించే భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభల్లో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు బి. రామయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డోన్ రామాంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు వడ్డే వెంకటరాముడు, ఉలిగప్ప, మల్లెల పెద్దన్న, ఆదినారాయణ, ఓం కుమార్, వీర, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కడపలో జరుగు మహానాడు విజయవంతం చేయండి

### – తెదేపా నాయకులు పిలుపు



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆనాడు ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని అప్పటినుండి ప్రతి సంవత్సరం మహానాడు పండుగను జరుపుకోవడం ఆనవాయితీని 43 సంవత్సరాలు పూర్తి చేసుకుని 44 సంవత్సరం కడపలో మహానాడు పండుగను నిర్వహించు కుంటున్న సందర్భంగా రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు ఈ సందర్భంగా మాట్లాడుతూ 27, 28, 29వ తేదీలలో కడపలో జరగబోవు మహానాడు కార్యక్రమానికి పెద్ద ఎత్తున బయలుదేరి మహానాడు సభ ప్రాంగణాన్ని పసుపు మయంతో కనపడే విధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, నందమూరి అభిమానులు, స్టోర్ డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమేటర్లు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, ప్రతి ఒక్కరూ కదలిరావాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన సోమందేపల్లి మండల కన్వీనర్ గా వెంకటేష్ కి పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, మండల మాజీ కన్వీనర్ సిద్ధలింగప్ప, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, టౌన్ కన్వీనర్ వీ సురేష్, నూతనంగా ఎన్నికైన మండల కన్వీనర్ వెంకటేష్, మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, భాను కీర్తి స్వామి, చల్లపల్లి రామకృష్ణ, సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, సూరి, నరసింహులు, అనసూయమ్మ, రత్నమ్మ, స్టోర్ డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమేటర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగరంలోని హమాలీ కాలనీలో వ్యక్తి అనుమానాస్పద మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని హమాలీ కాలనీలో మాల శంకరయ్య (32) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. అతను తన భార్యతో ఇటీవల ఘర్షణ పడిన నేపథ్యంలో ఈ నెల 23వ తేదీన తన ఇంటిలో లోపల నుంచి గడివేసుకుని నిద్రించినట్లుగా వారి కుటుంబ సభ్యులు తెలిపారు. గత రెండు రోజుల నుంచి ఆచూకీ కనిపించకపోవడంతో, అదేవిధంగా ఇంటి నుంచి దుర్వాసన తీవ్రస్థాయిలో వెదజల్లుతుండడంతో అనుమానంతో ఇంటిని తెరిచి చూడగా అతను అపస్మారక స్థితిలో పడి ఉన్న విషయాన్ని గమనించారు. దీంతో విషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. అనారోగ్యం తీవ్రంగా మద్యం సేవిస్తూ ఉండడంతో అతను మృతి చెందినట్లుగా వారి కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి దుర్వాసన వెదజల్లుతోంది.

## అన్నపై తమ్ముడి దాడి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని రాపడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం పంపనూరులో అన్న పై తమ్ముడు దాడి చేసి గాయపరిచిన సంఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన అన్న హరికృష్ణను వారి కుటుంబ సభ్యులు 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి గ్రామంలో ఓ మహిళను దూషించిన నేపథ్యంలో ఒక్కసారిగా హరికృష్ణపై అతని తమ్ముడు రాజశేఖర్ దాడి చేయడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ఆసుపత్రికి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## విద్యుత్ షాక్‌తో రైతుకు గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: జిల్లాలోని గార్లదిన్నె మండలం సంజీవపురం గ్రామంలో విద్యుత్ షాక్ తగిలి శివ అనే రైతుకు తీవ్ర గాయాలయ్యాయి. చీని పంట వేసుకొని జీవనం సాగిస్తున్న రైతు తన వ్యవసాయ పొలంలో చీని చెట్లకు నీరు పెట్టేందుకు వెళ్ళగా దానికోసం మోటార్ ఆన్ చేసే క్రమంలో ఒక్కసారిగా మోటర్ లోకి విద్యుత్ ప్రసరించడంతో అతనికి విద్యుత్ షాక్ తగిలింది. దీంతో తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి 108 సహాయంతో తరలించారు. విద్యుత్ షాక్ తో అతనికి తీవ్ర గాయాలైనట్లు వైద్యులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గో వధను అరికట్టాలి..

**- జిల్లా సరిహద్దులు లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయాలి..**

**- జై శ్రీరామ్ భక్త మండలి అధ్యక్షులు నిచ్చేనమెట్ల రాధాకృష్ణ..**

తాడిపత్రి మేజర్ న్యూస్:హిందువుల ఆరాధ్య దైవమైన గోమాతలను గోవులను బక్రీద్ సందర్భంగా జరిగే గోవధను అరికట్టాలని తాడిపత్రిలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ కి వినతి పత్రం అందించినట్లు జై శ్రీరాం భక్తమండలి అధ్యక్షులు నిచ్చినమట్ల రాధాకృష్ణ తెలిపారు. జూన్ ఏడో తారీఖున జరిగే బక్రీద్ సందర్భంగా హిందువుల పరమ పవిత్రమైన గోమాతలను కొంతమంది ముస్లింలు వధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నామని ,అందుకు సంబంధించి గో వధ ను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు, గోవుల అక్రమ రవాణా జరగకుండా జిల్లా సరిహద్దులలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి గోవులను కాపాడాలని వారు అధికారులను కోరినట్లు తెలిపారు.

# నాణ్యమైన విద్యను బోధించి విద్యార్థుల భవిష్యత్తుకు పాటుపడాలి

**- ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో హరీష్ బాబు**



ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించి వారి భవిష్యత్తుకు తమ వంతు కృషి చేయాలని మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం ఎన్డీఏ (బీజేపీ) కార్యాలయంలో ఈ సమావేశంలో ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యులు మరియు కరస్పాండెంట్లు తో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు అధ్యక్షత వహించారు. సమావేశంలో హరీష్ బాబు మాట్లాడుతూ, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచనల మేరకు విద్యా రంగంలో సమగ్ర అభివృద్ధి కోసం కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో కళాశాలలు ముందుకు రావాలని ఆయన కోరారు. అలాగే, విద్య ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా ఫీజుల విషయంలో కొంత వెసులుబాటు చూపించే దిశగా యాజమాన్యాలు చొరవ చూపాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని, నాణ్యతతో కూడిన బోధన, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా, ధర్మవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిలో ప్రతి విద్యా సంస్థ తమ వంతు పాత్రను పోషించాలని, విద్య ద్వారా సమాజానికి సేవ చేయడంలో భాగస్వాములవ్వాలని హరీష్ బాబు ఆకాంక్షించారు.

## విదేశాల్లో నరకం అనుభవిస్తున్న ధర్మవరం యువకుడికి విముక్తి

**- మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ**



ధర్మవరం మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణానికి చెందిన యువకుడు సయ్యద్ ఫారూక్ ఇటీవల ఉపాధి కోసం సౌదీ అరేబియాకు వెళ్లిన సంగతి విదితమే. పుట్టపర్తికి చెందిన ఓ ప్రయివేట్ ఏజెంట్ ద్వారా డ్రైవర్ ఉద్యోగం నమ్మకంతో వెళ్లిన ఫారూక్ అక్కడ తీవ్రమైన మానవతా సంక్షోభంలో చిక్కుకున్నారు. గృహ శ్రమ పనులకు బలవంతంగా నెట్టివేయబడి, ఆహారం, నివాసం లేకుండా, జీతాలు లేని దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని సమాచారం. అత్యంత బాధాకరంగా, ఫారూక్ పాస్‌పోర్టు కూడా స్వాధీనం చేసుకుని, స్వేచ్ఛను హరించారని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో బాధితుడు ఫారూక్, మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబు తో వీడియో కాల్ ద్వారా తన పరిస్థితిని వివరిస్తూ సహాయం కోసం వేడుకున్నారు. ఇది చూసిన వెంటనే హరీష్ బాబు తీవ్ర ఆవేదనకు లోనై, తక్షణమే స్పందించి పరిస్థితిని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి తెలియజేశారు. సత్యకుమార్ యాదవ్ ఈ విషయాన్ని అత్యంత మానవతా దృక్పథంతో తీసుకొని, తక్షణమే కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ కీర్తివర్ధన్ సింగ్ కి అధికారిక లేఖ రాసినట్లు హరీష్ బాబు తెలిపారు. ఈ లేఖలో మంత్రి మూడు కీలక అంశాలను పేర్కొన్నారు, ఫారూక్ ప్రాణ భద్రతను కాపాడాలి, అతని పాస్‌పోర్టును తిరిగి అందజేసి, భారత దౌత్య కార్యాలయం ద్వారా నిరంతర కమ్యూనికేషన్ ఏర్పాటు చేయాలి, భారత దేశానికి రప్పించేలా చొరవ చూపాలని విన్నవించారు . ఈ చర్యలతో పాటు, బాధితుని కుటుంబ సభ్యులను కలిసి భరోసా కలిగించిన హరీష్ బాబు ఇప్పటికే కేంద్ర విదేశాంగ శాఖ దృష్టికి ఈ విషయం చేరిన నేపథ్యంలో ఫారూక్ ని స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ పరిణామం బీజేపీ నేతలు భారతీయుల హక్కుల పరిరక్షణకు ఎంత ప్రాధాన్యం ఇస్తారో స్పష్టంగా తెలుస్తోందనీ ఆయన పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గానికి చెందిన ఓ సామాన్య యువకుడి విజ్ఞప్తిని అత్యంత ప్రాముఖ్యతతో తీసుకుని, రాష్ట్ర మంత్రివరకూ తీసుకెళ్లిన హరీష్ బాబు చొరవ ప్రజల్లో ప్రశంసనీయం అయింది. ఇది మనమంతా మానవతా దృక్పథంతో నిలబడవలసిన సందర్భం. విదేశాల్లో బాధపడుతున్న తెలుగువారి పట్ల ప్రభుత్వ సహకారం కొనసాగుతుందని, బీజేపీ నాయకులు ప్రజల పక్షాన ఎప్పుడూ నిలబడతారనదానికి ఇటువంటి ఉదంతమే నిదర్శనమని పేర్కొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని కొర్రపాడు వద్ద జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో నగర శివారులోని కురుగుంట గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. తాడిపత్రిలో తన పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంలో అనంతపురం కు వస్తుండగా ద్విచక్ర వాహనం కొర్రపాడు వద్ద జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తాపడడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. తీవ్రంగా గాయపడిన అతనిని 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## యువరైతు ఆత్మహత్య



డి.హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువరైతు పొలం దున్నడానికి ఎద్దులు ఇవ్వమని తన తండ్రిని అడగడంతో ఎద్దులు ఇవ్వకపోవడంతో క్షణిక ఆవేశంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలో సోమవారం చోటు చేసుకుంది... పోలీసుల వివరాల మేరకు మండలం, మడెనహళ్లి గ్రామానికి చెందిన హనుమన్న కొడుకు బొమ్మన్న 38 సంవత్సరంలు, అతని భార్య రాధమ్మ వారి పిల్లలు షర్మిల మరియు అఖిల అను ఇద్దరు కూతుర్లు సంతానమని వ్యవసాయం వలన జీవనం అని, ఒక వారం క్రితం వర్షం పడగా పొలం దున్నడానికి వారి తండ్రిని ఎద్దులు ఇవ్వమని అడుగగా దున్నడానికి ఎద్దులు ఇచ్చినాడని, తరువాత నిన్నటి దినము తిరిగి ఎద్దులు ఇవ్వమని అడగగా తర్వాత ఇవ్వలేదని ఆ విషయం గురించి తన తండ్రి తో ఘర్షణకు దిగారు. మధ్యాహ్నం పొలంనకు పోయి తిరిగి రాలేదని , హనుమన్న వారి బంధువులు పొలం కి పోయి చూడగా, వారి పక్క పొలంలో వేప చెట్టుకు త్రాడుతో ఉరివేసుకుని చనిపోయినాడని, అతని భార్య రాధమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు... కాగా ఎవరైతే క్షణక ఆవేశంలో మృతి చెందడం పట్ల కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.